# సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇచ్చే బాధ్యత నాదే: ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ : తల్లాడ మండలం నూతనకల్, గూడూరు, ముమ్వా గూడూరు, వెంకట్రా రాముని తండా, రామ చంద్రపురం, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, అంజినాపురం, తెలగావరం, గోపాలపేట, అన్నారుగూడెం,గ్రామల్లో ఈరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య .. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి ..మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్,కొండూరు సుధాకర్ ,పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలనుండి మీ కుటుంబ సభ్యుడిలాగా నన్ను ఆదరించి 3 సార్లు గెలిపించారు. తెలంగాణ రాకమందు ఎలా ఉంది, తెలంగాణ వచ్చిన తర్వాత ఎలా ఉంది. ప్రతి ఒక్కరూ గమనించాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి 11 సార్లు అధికారం ఇస్తే దళిత బంధు లాంటి పథకాన్ని పెట్టాలని వాళ్లు ఏ రోజు ఆలోచించలేదు. సాధించి తెచ్చుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అట్టడుగునా ఉన్న దళితుల గురించి ఆలోచించి, ఈ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి, వారి జీవితాలను మార్చే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిర్ణయం తీసుకొనున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో డిసెంబర్ నెలలో క్రిస్టమస్ పండుగ లోపే ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాతనే పింఛన్ 200 రూపాయలు ఉన్నది 2000 వరకు పెంచడం జరిగింది. వికలాంగులకు 4016/- చేసారు, రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, అనేక పథకాలు ఈ తెలంగాణ ప్రభుత్వంలో చేయడం జరిగింది. మళ్లీ ఇప్పుడు కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత భూమిలేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల బీమా, గ్యాస్ బండ 400 రూపాయలకే, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదవాడికి 15 లక్షలు రూపాయలు వరకు సదుపాయం కల్పించడం, మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద ప్రతినెల 3000 రూపాయలు వారి ఎకౌంట్ కే వేసే విధంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేయగానే వీటిని అమలు చేయడం జరుగుతుంది. కాబట్టి పనిచేసే ప్రభుత్వానికి మీ మద్దతు ఉండాలని, ఈనెల 30వ తారీఖున జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించి, అసెంబ్లీకి పంపించాలని మీ అందరి ఆశీర్వాదమే నాకు శ్రీరామ రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరి రావు, ఎంపీపీ దొడ్డ. శ్రీనివాసరావు, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, బి. అర్. యస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం. వీర మోహన్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకటలాల్, సర్పంచ్ తూము శ్రీనివాసరావు,నాయుడు. శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, వెంగన్నపేట బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దూదిపాల్ల శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం, పాల్గొన్నారు.



## చింతకుంట గ్రామంలో గడపగడపకు మహిళా అధ్యక్షురాలు గుగులోతు దివ్య ఆధ్వర్యంలో ప్రచారం

కొత్తపల్లి చింతకుంట నవంబర్ 18(వాయిస్ టుడే) శనివారం రోజు చింతకుంట గ్రామం లోని గణేష్ నగర్ లో కొత్తపల్లి మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గుగులోతు దివ్య ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం ప్రచారం లో దివ్య మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ అన్న మనకు చేసిన అభివృద్ధి ని చూసి ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీ తో కమలాకర్ అన్నని గెలిపించాలని అన్నారు ఈ కారిక్రమం లో, వార్డు సభ్యులు సత్యం గౌడ్,నాగునూరి రమేష్ చారి,వార్డు సభ్యులు కోమల,సత్య ప్రభాకర్,శివ, ప్రణయ్,గట్టు మహేష్ మరియు గ్రామ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్త నారాయణ కుటుంబానికి వారి అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం



వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి మండలం మండలం పోచారం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ కార్యకర్త ఔసలి నారాయణ మరణించగా పోచారం గ్రామ సర్పంచ్ మ బిజెపి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ వారి ఇంటికి వెళ్లి ఔసలి నారాయణ పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి అంత్యక్రియల కోసం బిజెపి పార్టీ తరపున 5000 /- రూపాయలని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాడెంనవీన్ క్రాంతికుమార్ మరియు పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా కంఠక పాలనకు చరమగీతం పాడుదాం

**మేము కాదు ఎర్రబెల్లి అమెరికాకు పోవడం ఖాయం**

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**



తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గం లో ప్రజా కంటక పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. శనివారం తెల్లవారుజామున డివిజన్ కేంద్రంలో వాకర్స్ ను కలిసి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డికి మద్దతు తెలిపాలని ఝాన్సీ రెడ్డి కోరారు.

సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లికి మూడు పర్యాయాలు అవకాశం ఇస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. గులాబీ కార్యకర్తలకే పథకాలు వర్తింపజేసాడని, మిగతా ప్రజలకు న్యాయం చేయలేదన్నారు. దళిత బంధు పేరిట దళిత వాడల్లో చిచ్చు పెట్టాడని, ఆ వర్గాలకు అన్యాయం చేశాడన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్ని కులాలను మోసం చేశారనీ, నిరుద్యోగుల గోస తగులతుందన్నారు. మంత్రి దయాకర్‌రావు హయాంలో విద్య, వైద్యం, అభివృద్ధి శూన్యమని, నిలువనీడలేని పేదలకు ఇండ్లు ఇవ్వలేదన్నారు. పదేళ్లలో ఏ మండలంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల తేలేకపోయారని విమర్శించారు. మేము అమెరికాకు వెళ్తామని ప్రచారం చేస్తున్నాడని, ఎర్రబెల్లి ఓడిపోయాక వెళ్ళేది అక్కడికేనని తెలిపారు. రైతులకు ఏకకాలంలో పంట రుణమాఫీ చేయకుండా మోసం చేశారనీ, అదే . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూ. 2 లక్షల పంట రుణమాఫీతో ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలు అమలు అవడం ఖాయమన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్ఆర్‌టిపి జిల్లా నేత శ్రీహరి

దేవరుప్పుల : మండలంలోని మన్ పహడ్ గ్రామానికి చెందిన వైయస్సార్ తెలంగాణ పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి నేత శనివారం బీఆర్ఎస్ మండల నాయకుడు ఏల సుందర్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బంగారు తెలంగాణ కేసీఆర్ సారథ్యంలోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, నాయకులు శీల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

తొర్రూరు:: బీజేపీతోనే పాలకుర్తి అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి అన్నారు. రాంమోహన్ రెడ్డి గెలుపు కోరుతూ శనివారం బీజేపీ ఆధ్వర్యంలో ఫత్తేపురం, మాటేడు, పోలేపల్లి, సోమారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ పేదల పక్షపాతి గా మారిపోయాడు అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మోడీ క్రృషి చేస్తున్నారు అని తెలిపారు. తెలంగాణ కు బీజేపీ నేతృత్వంలో బీసి ని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చిన మోడీ గారు,గత నలభై ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ కోసం క్రృషి చేస్తానని హామీ ఇచ్చారు అని, మోడీ గారి నేతృత్వంలో సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. మహిళా బిల్లు విషయంలో నలభై ఏళ్లుగా కొనసాగుతున్న అనిశ్చితి కి పార్లమెంటు లో ఆమోదం తెలిపి చారిత్రక నిర్ణయం తీసుకున్నారు అని తెలిపారు. తెలంగాణకు తొమ్మిది ఏళ్ళలో తొమ్మిది లక్షల కోట్లు మంజూరు చేసి తెలంగాణ సమగ్రాభివృద్ది కి క్రృషి చేస్తున్నారని, మోడీ గారి ప్రతినిధి గా పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, పాలకుర్తి లో కమలం జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు. పాలకుర్తి ప్రజలు స్థానికులకే పట్టం కట్టే స్థానికేతరులైన బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపి రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జీ అలిసేరి రవిబాబు, శక్తి కేంద్రం ఇంచార్జీ లు , బూత్ అద్యక్షులు పైండ్ల రాజేష్, బొల్లం సాయి, కాగు నవీన్, సంతోష్, రాజు, నరేష్, కార్తీక్, జనసేన నాయకులు వెల్తూరి నగేష్, కొండ్లె ఉమేష్, జలకం శివ పాల్గొన్నారు.

# కోదాడ గడ్డపై బీఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం



మునగాల నవంబర్ 18(వాయిస్ టుడే ) నియోజకవర్గంలో గత 9 ఏండ్లలో జరిగిన అభివృద్ధి, ఇంటింటికీ పకడ్బందీగా అమలవుతున్న సంక్షేమ పథకాలే కారు గుర్తు కు ఓటు బ్యాంక్ అవమానాలు, అవహేళనలు ఎదుర్కొని పోరాడి తెలంగాణ సాధించుకున్నాం విద్య, వైద్యం, తాగునీళ్లు, సాగునీళ్లు, విద్యుత్ రంగాలను గణనీయంగా అభివృద్ధి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రం లేదు. ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి వదిలేసి కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరు కాంగ్రెస్ పాలనలో అనుభవించిన బాధలు, కష్టాలు ప్రజలకు తెలుసు ఎన్నికల ప్రచారంలో భాగంగా మునగాల మండలంలోని మాధవరం, ఈదులవాగుతండా, నెలమర్రి, వెంకట్రాపురం, కలకోవ, మునగాల, నారాయణగూడెం, గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ , మాజీ ఇంచార్జ్ శశిధర్ రెడ్డి . వచ్చే ఐదేండ్లలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్, ఎమ్మెల్సీ రవీందర్ రావు,మాజీ ఇంచార్జి శశిధర్ రెడ్డి అన్నారు.శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మునగాల మండలంలోని మాధవరం, ఈదులవాగుతండా, నెలమర్రి, వెంకట్రాపురం, కలకోవ, మునగాల, నారాయణగూడెం, గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గారు, మాజీ ఇంచార్జ్ శశిధర్ రెడ్డి గారు, గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.......నియోజకవర్గంలో గత 9 ఏండ్లలో జరిగిన అభివృద్ధి, ఇంటింటికీ పకడ్బందీగా అమలవుతున్న సంక్షేమ పథకాలే కారు గుర్తు కు ఓటు బ్యాంక్ అని ఆయన అన్నారు.కోదాడ ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది. ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు.కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను. ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నాను అని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో, మ్యానిఫెస్టో విడుదలలో, ప్రచారంలో ఎట్టైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడంలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుంది అని అన్నారు.బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయింది అని తెలిపారు.కెసిఆర్ గారు ప్రవేశపెట్టిన దళిత బంధు, రైతుబంధు, ఉచిత కరెంటు, ఆసరా పెన్షన్ వంటి సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అని తెలిపారు.అదే బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకి, హామీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గ్యారెంటీ అని ఆయన అన్నారు.

వచ్చే ఐదేండ్లలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అని ఆయన తెలిపారు.తెలంగాణలో 93 లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా పథకం 5 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.తెలంగాణ అన్నపూర్ణ పథకం' పేరుతో... తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆసరా పెన్షన్ రూ. 2016 నుండి రూ. 5016 పెంపు అధికారంలోకి మొదటి సంవత్సరం రూ. 3016 చేసి 5 సంవత్సరాల్లో రూ. 5016 చేయడం జరుగుతుంది అని తెలిపారు.వికలాంగుల పెన్షన్ రూ. 4016 నుండి రూ. 6016 పెంపు,రైతు బంధు పథకం ఎకరానికి రూ. 10,000 నుండి రూ. 16,000 వేలకు పెంపు,మొదటి సంవత్సరం ఎకరానికి రూ. 12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ. 16,000 ఇవ్వడం జరుగుతుంది.సౌభాగ్య లక్ష్మీ పథకం

అర్హులైన ప్రతి మహిళకు రూ. 3,016లు భృతి, ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.అర్హులైన వారికి రూ. 400లకే గ్యాసి సిలిండర్,అక్రిడేషన్ కార్డున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి రూ. 400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆరోగ్య లక్ష్మీ పెంపు ఆరోగ్య లక్ష్మీ రూ. 15లక్షలకు పెంచడం జరుగుతుంది అని ఆయన అన్నారు.బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం,దళిత బంధు కొనసాగింపు జరుగుతుంది అని ఆయన అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గ్యారంటీలు పూటకొకటి ఎగిరిపోతున్నాయి అని తెలిపారు.ఆరునెలలకే కర్ణాటక అతలాకుతలం అవుతున్నది అని ఆయన అన్నారు.అవమానాలు, అవహేళనలు ఎదుర్కొని పోరాడి తెలంగాణ సాధించుకున్నాం అని అన్నారు.తెచ్చుకున్న తెలంగాణలో కృష్ణ, గోదావరి జలాలను తెలంగాణ బీళ్లకు మళ్లించుకున్నాం అని తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రం లేదు అని అన్నారు.ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి వదిలేసి కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరు అని తెలిపారుకాంగ్రెస్ చేసిన.గాయాలను ప్రజలు అప్పుడే మరిచిపోరు అని అన్నారు.కాంగ్రెస్ పాలనలో అనుభవించిన బాధలు, కష్టాలు ప్రజలకు తెలుసు అని తెలిపారు.అప్పుడే వాటిని మరిచిపోయి ప్రజలు కాంగ్రెస్ ను ఆదరిస్తారనుకోవడం అత్యాశ అని అన్నారు.గత తొమ్మిదిన్నరేళ్లుగా ప్రజలతో ఉన్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అజయ్ కుమార్,పచ్చిపాల వేణు, కందుల మధు, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, సొసైటీ చైర్మన్లు కందికొండ సత్యనారాయణ, తోగారు సీతారాములు,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.